# ఫిలిప్పీన్స్ ప్రజలకు ప్రధాన మంత్రి సంతాపము, పునరావాస మరియు రిలీఫ్ కార్యాలలో సహాయానికి సంసిద్ధత

నవంబర్ 12, 2013

టైఫూన్ హైయన్ వల్ల ఫిలిప్పీన్స్ లో కలిగిన ప్రాణ నష్టానికి మరియు ఆస్తి నష్టానికి ప్రధాన మంత్రి డా. మన్మోహన్ సింగ్ ఫిలిప్పీన్స్ రాష్ట్రపతి బెనిగ్నో ఆకుయినో కు తన సంతపాన్ని తెలియచేసారు. తన సందేశములో, డా. మన్మోహన్ సింగ్ పునరావాస మరియు రిలీఫ్ కార్యాలలో సహాయం చేయడానికి భారత దేశము సిద్ధంగా వుందని చెప్పారు.

ప్రధాన మంత్రి సందేశం యొక్క సారాంశము:
"టైఫూన్ హైయన్ వల్ల కలిగిన మహా విపత్తు పై భారత దేశ ప్రజల యొక్క ప్రగాఢ సంతాపాన్ని తెలియచేయడానికి ఈ సందేశము నేను రాస్తున్నాను. ఈ టైఫూన్ సృష్టించిన తీవ్ర స్థాయి జన మరియు ఆస్తి నష్టము మమ్మల్ని ఎంతో బాధకు మరియు నిర్ఘాంతానికి గురి చేశాయి. విచారకరమైన ఈ అసాధారణ క్షణాలలో, మా ఆలోచనలు మరియు ప్రార్థనలు బాధితులతో మరియు ఫిలిప్పీన్స్ ప్రజలతోటే వున్నాయి.

ఈ పరిమాణము లో జరిగిన విషాదాన్ని ఎదుర్కోవటానికి ఏ దేశానికైనా సమయము పడుతుంది, కానీ ఈ నష్టాల నుంచి త్వరగా బయటపడ గలిగె నేర్పు మరియు శక్తి ఫిలిప్పీన్స్ ప్రజలలో వున్నాయని మరియు బాధిత ప్రజలకు వారి జీవితాలను మరల నిర్మించు కొనేందుకు త్వరిత సాయాన్ని అందించే సామర్థ్యం మీ ప్రభుత్వానికి వుందని, నాకు పూర్తి నమ్మకము వుంది.

మీ ప్రభుత్వము చేపట్టే పునరావాస మరియు ఇతర సహాయ కార్యాలకు అన్నీ రకాల సాయం అందించటానికి మేము సిద్ధంగా వున్నాము.

అత్యధిక స్థాయిలో ఇస్తున్న నా హామీని తప్పక అంగీకరించండి.''

న్యూ ఢిల్లీ

నవంబర్ 12, 2013